క్లుప్తంగా

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



కల్వకుర్తి రూరల్: పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎంపీడీఓ వెంకట్ రాములు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేశారు. వన మహోత్సవంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలన్నారు. పంచాయతీల వారీగా నేషనల్ పంచాయతీ అవార్డులపై వారితో చర్చించారు. కార్యక్రమంలో మండల పర్యవేక్షకుడు విజయ భాస్కర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పెద్దకొత్తపల్లి: పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నర్సింహ అన్నారు. మండలంలోని బాచారంలో మంగళవారం ఇందిరమ్మ ఇల్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. మంజూరైన వారికి ఇళ్ల నిర్మాణాల కోసం ముగ్గుపోసి పనులను ప్రారంభించారు. కార్యదర్శి నాగేష్, మాజీ ఉప సర్పంచ్ మశన్న, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, బెట్టరీ నాగరాజు, బాలస్వామి, జెట్టయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



పెంట్లవెల్లి: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విజయసింహ అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మాజీ సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్‌తో కలిసి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటయ్య, ఎర్రశ్రీనివాసులు, నరేష్, బాలరాజు, మురళి, రవి పాల్గొన్నారు.

ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

కొల్లాపూర్: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని సీపీఎం జిల్లా నాయకుడు ఆర్.శ్రీనివాసులు ఆరోపించారు. మంగళవారం పట్టణంలో ఆయన పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే కట్టబెడుతున్నారని వాపోయారు. నిజమైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కులగణన సర్వేను, బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను కేంద్రం ఆమోదించాలన్నారు. సమావేశంలో నాయకులు శివవర్మ, తారాసింగ్, రాజు, బాలునాయక్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

చెత్త సేకరించాలని ఎంపీడీఓకు వినతి



వెల్దండ: మండలంలోని కుప్పగండ్లలో చెత్త సేకరించాలని మంగళవారం గ్రామస్తులు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ట్రాక్టర్‌తో సేకరణ చేసే వారని కొన్ని రోజులుగా చెత్త సేకరణ గ్రామ పంచాయతీ సిబ్బంది సేకరించడం లేదని వివరించారు. ఆయన స్పందించి గ్రామంలో తడి చెత్త, పొడిచెత్త సేకరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సుబ్బయ్యగౌడు, చంద్రశేఖర్, చెన్నయ్య, కిష్టయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాగుల చంద్రశేఖర్‌కు సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.60వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు మంగళవారం మార్కెట్ డైరెక్టర్ కృష్ణ లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. చెక్కు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ సుష్మ 80 మంది విద్యార్థినులకు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ఇస్మాయిల్, ఫార్మసీ ఆఫీసర్ బాల్‌రాజ్, ఎంపీహెచ్‌ఎస్ మణికుమారి, హెల్త్ అసిస్టెంట్ చంద్రకళ, ఆశ కార్యకర్తలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు?

- పక్కా భవనాలు లేక అవస్థలు
- గ్రామ పంచాయతీ ఏర్పడినా శాశ్వత భవనాలు కరువు



తుర్కదిన్నెలో బీసీ కమ్యూనిటీ భవనంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ



రేకులపల్లి తండాలో అద్దె భవనంలో కొనసాతున్న గ్రామ పంచాయతీ

కోడేరు: గత ప్రభుత్వం 2018 మార్చిలో అనుబంధ గ్రామాలు 500లకు పైగా జనాభా ఉన్న గిరిజన తండాలు, గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామపంచాయతీకి కార్యదర్శి ఉండాలన్న ఉద్దేశంతో నియామకాలు చేపట్టింది. గతంలో స్థానిక ఎన్నికలు జరగడంతో కొంత పంచాయతీ పాలన ప్రారంభమైంది. కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసే విషయాన్ని మాత్రం ప్రభుత్వం మర్చిపోయింది. దీంతో కొత్త పంచాయతీల నిర్వహణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అద్దె గదులు, మూతబడిన పాఠశాలలు, కమ్యూనిటీ భవనంలో గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. అధికారులు ప్రతినెలా సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నా వివిధ గ్రామ సభలు నిర్వహించాలన్నా టెంట్లు, వరండాల్లో నిర్వహించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది

పక్కా భవనాలు లేక..

గత ప్రభుత్వం నూతనంగా 8 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. బాడిగదిన్నె, ఈర్లకుంట తండా, గుండ్యవాల్యనాయక్‌తండా, నాగులపల్లితండా, నార్యనాయక్‌తండా, రేకులపల్లితండా, రాగూరు తండా, తుర్కదిన్నె గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ఈ గ్రామాలకు పక్కా భవనాలు నిర్మించలేదు. కొన్ని గ్రామ పంచాయతీలు అద్దె భవనంలో, పాఠశాలలో, కమ్యూనిటీ హాల్‌లో అరకొరత వసతుల మధ్య పాలన సాగిస్తున్నారు.

రికార్డుల భద్రతకు ఇబ్బందులు

పంచాయతీ రికార్డుల భద్రత గాలిలో దీపంలా మారింది. వసతులు లేక రికార్డుల భద్రతకు కార్యదర్శి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుర్చీలు, టేబుళ్లు, బీరువాలు లేకపోవడంతో పాలకవర్గం అవస్థలు పడుతున్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి కొత్త పంచాయతీలకు సరిపడా సామాగ్రి సరఫరా చేసి వెంటనే నూతన భవనాలకు నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు, మాజీ సర్పంచ్‌లు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలో నూతనంగా గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు. కొత్తగా ఎనిమిది పంచాయతీలు కాగా అందులో 7 నూతన గ్రామ పంచాయతీలు కమ్యూనిటీ, అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. నూతన గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి.

– కుందేళ్ల ఈశన్న, తుర్కదిన్నె

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం



నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ భవనాలకు నిధుల మంజూరు కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నిధులు మంజూరు కాగానే నూతన భవనాల నిర్మాణం చేపడుతాం. సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. కమ్యూనిటీ భవనాలలో గ్రామపంచాయతీ పనులు నిర్వహిస్తున్నది వాస్తవమే. ప్రజలు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

– శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ, కోడేరు

ముర్రుపాలతో శిశువుకు ఆరోగ్యం

బిజినేపల్లి: ముర్రుపాలుతో శిశువుకు ఆరోగ్యం కలుగుతుందని పాలెం కేవీకే కో–ఆర్డినేటర్ డా. శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని పాలెంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డా.శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యకరమైన పోష్టికాహారం తీసుకోవాలని, ఎక్కువగా పాలు, గుడ్లు, పండ్లు, వివిధ రకాల చిరుధాన్యాలతో కూడిన వంటకాలను తీసుకోవాలని వివరించారు. ప్రతి బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. శాస్త్రవేత్తలు డా.ఓ.శైల, పుష్పలత, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీఓ దమయంతి

తల్లిపాలే బిడ్డకు రక్ష

వెల్దండ: తల్లిపాలే బిడ్డకు రక్ష అని సూపర్‌వైజర్ శంకరమ్మ పేర్కొన్నారు. మండలంలోని పెద్దాపూర్‌లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలను తప్పనిసరి తాపించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోష్టికాహారంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అరుణ, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల: బిడ్డ జన్మించిన గంట లోపే తల్లిపాలు పట్టించాలని ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని అంబట్‌పల్లి మూడో అంగన్‌వాడీ కేంద్రంలో వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గిరిజ, ఏఎన్‌ఎంలు మంగ్లీ బాయి, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, శాంతమ్మ, అంజలి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో చీడ పీడల నివారణ



తాడూరు: పంటల సాగులో సస్యరక్షణ చర్యలతో చీడ పీడల నివారణ సాధ్యమని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పత్తిసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. యాజమాన్య పద్ధతుల ద్వారా పత్తి, వరి, మొక్కజొన్నలో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. అనంతరం డాక్టర్ శైల పత్తిలో మందు పూసే విధానంపై రైతులకు వివరించారు. రావేఫ్ విద్యార్థుల సహాయంతో ప్రదర్శించిన చిత్రలు చార్టుల రూపంలో వివిధ సస్యరక్షణ పద్ధతులను ప్రదర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ గోవర్ధన్‌రెడ్డి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

బీజేపీతోనే వికసిత గ్రామీణ భారత్



కొల్లాపూర్ రూరల్: బీజేపీతోనే వికసిత గ్రామీణ భారత్ సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని అంకిరావుపల్లి, కుడికిల్ల, నార్లాపూర్ గ్రామాల్లో ఇంటింటి బీజేపీ– ప్రభుత్వ విజయాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత కోసం ప్రధానమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

తెలకపల్లి: మండలంలోని బండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంద పర్వత్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి బాధితుడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

రేషన్ కార్డుల పంపిణీ

కోడేరు: మండలంలోని కొండ్రావుపల్లికి చెందిన 52 మందికి నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్మయ్య యాదవ్ లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డీలర్లు కృష్ణయ్యయాదవ్, లక్ష్మణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రిలో అందించే వైద్య సేవలను వివరించారు. ప్రభుత్వ వైద్య సేవల గూర్చి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైద్యశాఖ ఓఎస్‌డీ రామ్మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ రమేష్‌కుమార్, వెంకటయ్య, సోఫీ, మహదేవుడు తదితరులు ఉన్నారు.

కార్మికుల హక్కులను కాపాడాలి



అచ్చంపేట రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడే విధంగా కృషి చేయాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సీమోన్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఆ సంఘం భవన కార్యాలయం వద్ద 22వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ రంగ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. నాయకులు హరిశ్చంద్ర, సూర్యనారాయణ, నిరంజన్ అర్జునయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ



వెల్దండ: మండలంలోని కొట్రలో మంగళవారం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పాఠశాలలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఇందులో భాగంగా కొట్ర ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ(ఎల్‌కేజీ, యూకేజీ) తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలోనే బోధన ఉంటుందన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేరించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభన్‌బాబు, ఫర్హానా బేగం, అహమాది, సమత, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రాములు పాల్గొన్నారు.

ఘనంగా శాకాహార ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు



మన్ననూర్: స్థానిక ఆర్‌ఐటీఐ ముందు భాగంలో వెలసిన శాకాహార ఎల్లమ్మ తల్లి ఉత్సవాలను మద్దెల వంశీయుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో ఉత్సవాలను ఆనవాయితీ. ఇందులో భాగంగా అమ్మవారికి యువతీ యువకులు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మన్ననూర్ మద్దిమడుగు ప్రధాన రహదారి వెంట వెళ్లే ప్రయాణికులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పెద్దలు మద్దెల లింగయ్య, చంద్రయ్య, అంబ నారాయణ, బుచ్చయ్య, శివ, రామస్వామి, శేఖర్, స్వామి, రంజిత్, నాయకులు భక్తులు సంబు శోభ, వెంకటరమణ, పద్మజ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని భ్రమరాంబ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మతల్లి బోనాల పండుగను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భ్రమరాంబ దేవాలయం నుంచి బోనాలను మహిళలు ఊరేగింపుగా తీసుకెళ్లారు. కోట మైసమ్మ దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతురాజు వేషధారణలు అలరించాయి. వివిధ కాలనీల నుంచి మహిళలు బోనాలు ఎత్తుకుని ర్యాలీగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ, మహిళా కౌన్సిలర్లు బోనమెత్తారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతటి రజిత, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్, సతీష్, వివిధ పార్టీల నాయకులు మనోహర్, తులసీరాం, రామకృష్ణారెడ్డి, బాలాజీ, రఘురాం, వెంకటేష్, శేఖర్, మహిళలు పాల్గొన్నారు.



అచ్చంపేటలో బోనమెత్తిన ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ

కో–ఆర్డినేటర్‌గా బొజ్జ అమరేందర్‌రెడ్డి



అచ్చంపేట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రవాసీ ప్రజావాణి కో–ఆర్డినేటర్‌గా నల్లమల ప్రాంతం ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లికి చెందిన బొజ్జ అమరేందర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. గతంలో ఎన్‌ఆర్‌ఐ సెల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా పని చేసిన ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రవాసీ ప్రజావాణి కో–ఆర్డినేటర్‌గా నియమించింది. మంగళవారం హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో అమరేందర్‌రెడ్డిని ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, ప్రజావాణి ఇన్‌చార్జ్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, ప్రవాసీ అడ్వయిజరీ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులు, ఎన్‌ఆర్‌ఐ ఫిర్యాదు స్వీకరణ, పరిష్కారం కోసం అందుబాటులో ఉంటామని, ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తనకు బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కోడేరు: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బోయ రామకృష్ణ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాటరాయుళ్ల నుంచి రూ.5200 లతో పాటు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ జగదీశ్వర్ తెలిపారు.

ప్రజా సమస్యలపై సర్వే

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలపై సీపీఎం కార్యకర్తలు సర్వే నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలం అయ్యిందని ఆరోపించారు. అర్హులందరికీ ఇళ్లు కేటాయించాలన్నారు. మాజీ ఎంపీటీసీ యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి పొదిల రామయ్య, సీనియర్ నాయకులు వెంకటేష్, నరసింహ, సత్యనారాయణ, శ్రీకాంత్, కురుమయ్య, రాఘవేందర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



తెలకపల్లి: రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఆలేరు పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం నరహరి, ఫిజికల్ డైరెక్టర్ బాలయ్య మంగళవారం తెలిపారు. కల్వకుర్తి ఉన్నత పాఠశాలలో జూలై 20న జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారని ఇందులో అండర్ 12 బాలికల విభాగంలో లాంగ్ జంప్‌లో మహాలక్ష్మి, జవెలిన్ త్రో బిందుశ్రీ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చారు. ఈ నెల 7న జనగామ నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. వారిని పాఠశాలలో అమ్మ అదర్శ పాఠశాల చైర్‌పర్సన్ అమృతమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

జీలుగ సాగుతో మంచి ఫలితాలు

పెద్దకొత్తపల్లి: రైతులు సాగుచేసిన జీలుగ చక్కటి ఫలితాలు సాధించడంతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వ్యవసాయ అధికారి శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకారుపాములలో రైతులు సాగుచేసిన జీలుగ పంటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగ మొక్కలు వేసిన 35 రోజులల్లో ఏపుగా పెరుగుతాయని, జీలుగ విత్తనాలు వేసే ముందు దుక్కిలో 30 కిలోల యూరియా వేసి ఎకరాకు 12 కిలోల జీలుగ విత్తనాలు విత్తుకోవాలన్నారు. ఏపుగా పెరిగిన జీలుగ మొక్కలను పొలంలో దున్నిన తర్వాత 100 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫెట్‌ను దుక్కిలో చల్లుకుంటే మొక్కల అవశేషాలు కుల్లిపోయి పచ్చిరొట్ట ఎరువుగా తయారవుతుందని పేర్కొన్నారు. ఏఈఓ జానకిరామ్, రైతులు కొత్తసురేందర్‌రెడ్డి, బండారురేణుక, బండారు సతీష్‌రెడ్డి, హన్మంతు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలను నియమించాలి



కందనూలు: ప్రాథమిక పాఠశాలలకు ప్రధాన ఉపాధ్యాయులను నియమించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రైమరీ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి ఉపాధ్యాయులను నియమించాలని, ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. సమస్య పరిష్కారానికి 23న హైదరాబాద్‌లో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు రామస్వామి, రామావత్ కృష్ణ, గోవర్ధన్, వెంకట్, చిన్నయ్య, మాజీ యూటీఎఫ్ అధ్యక్షుడు వహీద్ ఖాన్, తిరుపతయ్య, బాలరాజు, బాబురావు, లలితా బాయ్, కురుమయ్య, చంద్రశేఖర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మేన్‌కు గాయాలు

బిజినేపల్లి: మండలంలోని మంగనూర్ గ్రామానికి చెందిన లైన్‌మేన్ రాము సోమవారం రాత్రి చేగుంట గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగనూర్ గ్రామానికి లైన్‌మేన్‌గా పని చేస్తున్న రాము సాయంత్రం విధులు ముగించుకుని మహబూబ్‌నగర్ వైపు బైక్‌పై వెళ్తున్నాడు. మార్గమధ్యలో బైక్ అదుపుతప్పి కిందపడి గాయాలపాలయ్యాడు. చికిత్స కోసం మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు.

నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్: నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని ఎంపీడీఓ చిన్నమ్మ కోరారు. మండలంలోని చందుబట్ల గ్రామ పంచాయతీలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు ఉన్నారు.

టై, బెల్టుల వితరణ

తాడూరు: మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఐతోలు విద్యార్థులకు మంగళవారం టై, బెల్ట్ ఐడీ కార్డులను దాత కర్ణకుమార్ వితరణ చేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని పేర్కొన్నారు. దాతల సహకారం మరచిపోలేమన్నారు. హరికృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియాకు ఆందోళన వద్దు

చారకొండ: మండలంలోని యూరియా, ఎరువులు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కల్వకుర్తి ఏడీఏ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయం, ఆగ్రోస్ కేంద్రాలు, ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా కొనుగోలు తదితరవాటిని పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగిల్‌విండో సొసైటీలో ఆగ్రోస్ కేంద్రాల్లో, షాపుల్లో నిల్వ ఉన్న ఎరువుల తనిఖీ, ఎరువుల నిల్వలు స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సింగిల్ విండో సొసైటీలో 4540 బస్తాలు రైతులు అందిచినట్లు, 260 బస్తాలు స్టాక్ నిల్వ, మరో 750 బస్తాల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఏఓ తనూజరాజ్, ఏఈఓ వంశీ, సింగిల్ విండో సీఈఓ వెంకటయ్య, డీలర్లు తదితరులు ఉన్నారు.

'పది' టాపర్లకు నగదు పురస్కారాలు

బిజినేపల్లి: మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పదో తరగతి టాపర్లకు ఎంఈఓ రఘునందన్‌రావు మంగళవారం నగదు పురస్కారాలు అందించారు. నందివడ్డెమాన్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండలానికి చెందిన 13 మంది పది టాప్ విద్యార్థులకు మెడల్స్‌తో కూడిన సర్టిఫికెట్లతో సత్కరించారు. నందివడ్డెమాన్ హెచ్‌ఎం హనుమంత్‌రెడ్డి, జిల్లా క్లాస్‌మెట్ క్లబ్ సంస్థ ప్రతినిధులు పరమేశ్వర్, ప్రసాద్, పరమేశ్వరయ్య, గాడి సురేందర్, నాగిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, వెంకట్, రాజా పాల్గొన్నారు.

బయోమెట్రిక్ అమలు

పెద్దకొత్తపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం అమలు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. సిబ్బంది పనివేళలల్లో సమయపాలన పాటించడానికి యంత్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.